జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం, మార్చి 13, 2024 | పేజీలు 08


# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణ
వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు
సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు ప్రణాళిక రూపకల్పన
పిల్లల కోసం పీటీఎం నిర్వహణ అంశంపై నిర్వహిస్తున్న
శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి –12: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, దీని సాధన కోసం పాఠశాలల్లో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలోని విద్యార్థుల కోసం పీటిఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) కార్యక్రమం నిర్వహణపై ఉపాధ్యాయులకు కల్పిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యలో మంచి మార్పులు సాధించే దిశగా గత 9 నెలలుగా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని, విద్యాశాఖలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 90 శాతానికి చేరుకుందని అన్నారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాల టీఎల్ఎం, బోధన పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ బోధన పద్ధతులను అవలంబిస్తున్నామని అన్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు సైతం మెరుగవుతున్నా యని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు పాఠ్యాంశాలు అర్థమయ్యేలా నేర్పించాలని, పాఠ్యాంశాల పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంపొందించేలా, వారు సొంతంగా ఆ విషయాలను తెలుసుకుని, నేర్చుకునె విధంగా క్యూరియాసిటీ కల్పించాలని, ప్రస్తుత సమాజంలో విద్య నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పేరెంట్, టీచర్స్ మీటింగ్ ను సమర్థవంతంగా వినియోగించి పిల్లలకు సంపూర్ణ విద్య అందేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల కోసం పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా నిర్వహించాలని, విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు స్వయంగా పిటిఎం సమావేశాలకు ఆహ్వానించాలని, పిటీఎం సమావేశాల సందర్భంగా పాఠశాలను అలంకరించాలని, పండగ

మిగతా 2లో..



# రైతాంగానికి ఇలాంటి నీరందిస్తాం



కృత్రిమ కరువు సృష్టించాలని కేటీఆర్, హరీష్ రావు
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, మార్చి 12, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం అనుపురం,తేట్టకుంట, చీర్లవంచ గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని కేటీఆర్,హరీష్ రావు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఉన్న సిలిండర్ ధర 10 సంవత్సరాల తర్వాత 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం అన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో

మిగతా 2లో..

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

తాగునీటికి ఇబ్బందులేకుండా చూడండి
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,
అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



2లో..

# రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే దుఃఖం వస్తుంది



కరీంనగర్ కదనభేరిలో కేసీఆర్ భావోద్వేగం

కరీంనగర్ బ్యూరో (ప్రజాజ్యోతి ) రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న పరిస్థితులను చూస్తే దుఃఖం వస్తుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ ఉన్నప్పుడు ఒక్క ఎకరం పొలం అయినా ఎండిందా? ప్రశ్నించారు. కేసీఆర్ ఉన్నప్పుడు పచ్చటి పొలాలు ఉండే 24 గంటల కరెంటు ఉండే. ఇంత మాయిల్లమే అవన్నీ ఎందుకు మాయమైనయని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది. నీళ్లెందుకు మాయమైతున్నయ్ అంటే ఆయ న నేను పండవొట్టి తొక్కుత పేగు లు మెడల వేసుకుంట పెండ మోకానికి రాసుకుంట చీరుత సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వ కుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. కరీంనగర్ కదనభేరిలో బీఆర్ఎస్ అధినేత పాల్గొన్నారు. 'తెలంగాణ ఆశలు అడియాసలై దిక్కుతోచని స్థితిలో, భయంకరమైన కరువు కాటలతో కరెంటు

మిగతా 2లో..

# జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గడ్డం మధుకర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 12, (ప్రజాజ్యోతి): రాజన్నసిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గడ్డం మధుకర్ అయ్యారు. జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ నవీన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు కేకే మహేందర్ రెడ్డి, మెడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ లకు మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు.





## కుల సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు

రాయికల్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : మండలంలోని భూప తిపూర్ గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాలకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కుల సంఘాల అభివృద్ధికి కోసం స్పెషల్ గ్రాండ్ నిధులు మంజూరు చేసి వారి వారి కుల సంఘాలకు ప్రొసెడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కుల సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు యూత్ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శేఖర్ రెడ్డి, రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, రాయికల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ చైర్మన్ కు ఘన సన్మానం



రాయికల్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో నాలుగు సంవత్సరాలు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా పని చేసిన జక్కుల రాజేంద్ర ప్రసాద్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రసాద్ దాతలు, గ్రామ నాయకులు, పూర్వ విద్యార్థుల సహ కారంతో పాఠశాల అభివృద్ధిలో క్రియాశీల పాత్ర పోషిస్తూ గ్రామానికి పాఠశాలకు మధ్య వారధిగా ఉంటూ పాఠశాల ఉన్నతికి దోహదపడి, మౌలిక సదుపాయాలు కల్పించి అభి వృద్ధికి కృషి చేశారని వక్తలు కొనియాడారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు యువీ రమణి, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వ్యవసాయ సహకారం సంఘం అధ్యక్షులు ముత్యం రెడ్డి, రామస్వామి, చిన్నయ్య, శంకరయ్య, మహేష్, గంగాధర్, తిరుమల, కార్తీక్, గంగారాజం, శ్రీనివాస్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## దుబ్బరాజన్న జాతర ఆదాయం 55 లక్షల 48 వేల 573 రూపాయలు

బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 12 (ప్రజాజ్యోతి): సారం గాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థా నము మహాశివరాత్రి జాతర అనంతరము హుండీ లెక్కింపు చేయగా 29,90,765 రూపాయలు వివిధ సేవా టికెట్ల ద్వారా 25,57,804 రూపాయలు మరియు మిశ్రమ బంగారము 17 గ్రాముల 500 మిల్లి గ్రా. మిశ్రమ వెండి 5 కిలోల 250 మిల్లి గ్రా. మాత్రమే వచ్చినట్లు ఈవో వద్దూరి అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఉమ్మడి కరీం నగర్ జిల్లా సహా కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

వాతావరణంలో పీటీఎం సమావేశాలు నిర్వహించాలని అన్నారు. పీటిఎం సమావేశంలో విద్యార్థులకు ఉన్న టాలెంట్, నైపుణ్యాలను వారి తల్లిదండ్రుల ముందు ప్రద ర్శించాలని, పేరెంట్స్ తో ప్రతి విద్యార్థి గురించి ప్రత్యేకం గా చర్చించాలని, ప్రతి ఇళ్ళు పిల్లలకు మొదటి పాఠశా ల అవుతుందని, ఇంటి వద్ద పిల్లలకు చదువుకునేలా మంచి వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులకు తెలియ జేయాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న ఆర్థిక అంతరాయాలు విద్యతో మాత్రమే తగ్గుతాయని, ఒక పిల్లవాడు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటే వారి కుటుంబ స్థితిగతులు మారతాయని,



ప్రస్తుత విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం మనమంతా గట్టి పునాది వేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలి పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నిరంత రాయంగా విద్య అందించాలనే ఉద్దేశంతో రాబోయే వేసవి కాలంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రత్యేక సమ్మర్ క్యాంపుల ద్వారా పిల్లలకు కొత్త, కొత్త అంశాలు నేర్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ (టి.ఈ.ఎల్.సి) బృందం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ సమా వేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి ఇలాంటి నీరందిస్తాం

మొదటిపేజీ తరువాయి..





ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకే కేటీఆర్,హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నారని మండిప డ్డారు. మొన్నటి రోజున కేటీఆర్,నిన్నటి రోజున హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని మాట్లాడడం చూస్తే అసలు వారికి బుద్ధుందే మాట్లా డుతున్నారా అని అనిపిస్తుంది అన్నారు. ప్రజల ఆశీర్వా దంతో కాంగ్రెస్ ప్రభుత్వం చలికాలంలో ఏర్పడిందని, వేసవికాలం అయి పోయి వర్షాకాలంలో వర్షాలు పడకుంటే కరువు వచ్చిం దంటే ఒక అర్థం ఉంటుందని కానీ ఇప్పుడు కేటీఆర్, హరీష్ రావు మాటలు చూస్తుంటే అధికారం కోల్పోయి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతు న్నారన్నారు. మేడిగడ్డలో 7 టీఎంసీల నీటిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడక ముందుకే వదిలిపెట్టారని, ఎన్నికల కంటే ముందు మేడిగడ్డ బ్యారేజ్ కృంగిపోయిం దని, రిపోర్టు రాగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆగ మేగాల మీద తమ లోటుపాట్లు ఎక్కడ బయటపడతా యని భయపడి మేడిగడ్డలోని నీటిని సముద్రంలోకి వదిలే శారన్నారు. సాక్షాత్తు అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ అపర భగీరథుడని, తానే ఇంజనీర్ అని గొప్పలు చెప్పి లక్ష కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. అన్నారం బ్యారేజీలో ఉన్నా నిటిని వాడుకుందామంటే బ్యారేజీ పిల్లర్లలో నుంచి నీరు లీక్ అవడం వలన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారు డ్యాం లో నీరు నిల్వ ఉంటే అన్నారం బ్యారేజ్ కూడా కుంగిపోతుందని చెప్పడంతో బాధపడుతూ నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. దీనంతటికి కారణం వారి నిర్వాకమే అని మండిపడ్డారు. రైతాంగానికి ఇలాంటి ఇ బ్బం ది తలేత్తకుండా నీరు అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేటీఆర్,హరీష్ రావు వాక్యాలు చూస్తూ ఉంటే వచ్చే వర్షాకాలంలో కూడా వర్షాలు పడకుం డా ఉండాలని కోరుకుంటున్నట్లు అర్థమ వుతుందన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని చూస్తున్నారన్నారు. ప్రజ లందరూ బిఆర్ఎస్ నాయకుల మాటలు గమనించాలని, వారి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

కరీంనగర్, మార్చి 12, (ప్రజాజ్యోతి): చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో సాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరాపై వారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనులు ఎక్కడ ఆగకుండా నిరంతరం అధికారులు పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు. వేసవి కాలం నేపథ్యంలో పట్టణంలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెంట్రల్ లైటింగ్ పనుల వల్ల దెబ్బతిన్న తాగునీటి పైపులైన్ ను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగునీటికి సంబంధించి ఏమైనా పనులు ఉంటే వెంటనే చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఇబ్బంది రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో నల్ల పన్ను, ఇంటి పన్ను తోపాటు వివిధ రకాల పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని తెలిపారు. 100 శాతం వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పాటు పలు అంశాలపై ఎమ్మెల్యే,



అదనపు కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్ర మంలో చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, మున్సిపల్ ఏఈ రాజేశం, అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకుల సమావేశం

కరీంనగర్, మార్చి 12, (ప్రజాజ్యోతి): మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందన సభ కార్యక్రమంపై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. "కులగణన" కోసం తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా బీసీ వర్గాల ఆశాజ్యోతి, కరీంనగర్ ముద్దు బిడ్డ పొన్నం ప్రభాకర్ కు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ 7వ తేదీన మంత్రిగారి విస్తృత పర్యటన నేపథ్యంలో మంత్రి ఆత్మీయ సన్మాన కార్యక్రమం వాయిదా పడిన విషయం మనందరికీ తెలిసినదే. ఇట్టి కార్యక్రమంకు సంబంధించి మార్చి 15 శుక్రవారం మంత్రి మంత్రి సన్మాన కార్యక్ర మమునకు సమయం ఇవ్వడం జరిగింది. ఈ సమావే శంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, బీసీ కుల సంఘాల ఐక్యవే



దిక కన్వీనర్ వైద్యుల అంజన్ కుమార్, కుల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శిలు, పురమళ్ళ శ్రీనివాస్, మోసం అంజయ్య, మడుపు మోహన్, మెతుకు సత్యం, కేశవ్, పెద్ది శ్రీధర్, రాజు, మీస బీరయ్య, రవి యాదవ్, కడల ఐలయ్య, మల్లెల రాజు గౌడ్, పర శురాములు గౌడ్, గద్దం శ్రీరాములు, జక్కం పుల్లయ్య, కర్రె శ్రీనివాస్, బొమ్మ రాధాకృష్ణ, ఉప్పుల అంజనీ, ప్రసాద్ పటేల్, లక్కాకుల సురేందర్, రాధారపు శ్రీనివాస్, కైతోజి బ్రహ్మచారిరోల సతీష్ పటేల్, దేవేందర్ పటేల్, విలాసాగర్ ల్, అరుణ్, సింగిరాల వెంకటస్వామి, సంద బోయిని ప్రసాద్ యాదవ్, వి గణేష్ బాబు, ఓదెల వీరేశం, చిగుర్ల శ్రీనివాస్, కోనేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నుల పంపిణీ

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 12 ( ప్రజా జ్యోతి) : ఇబ్రహీం పట్నం మండలం తిమ్మాపూర్ స్కూల్ లో మంగళవారం 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులు గడ్డం మౌశ్మి పేరు మీద జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు కాస సంజీవ్ కుమార్ అధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మెన్ బాస శ్రవణ్.ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ విఘ్నేష్. మనోజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



గన్నేరువరం మార్చ్ 12 (ప్రజా జ్యోతి) : మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రంలో మంగళ వారం యువజన సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గం ను తన వంతు బాధ్యతగా అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 12 : డీఎస్సీలో భాగంగా ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు ఈనెల 14 నుంచి 22 వరకు www. tsbcstudycircle. cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండా లని పేర్కొన్నారు.రిజర్వేషన్, ఇంటర్,డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 0878-2268686 ను సంప్రదించాలన్నారు.

# సమస్యల పరిష్కారానికి అనుక్షణం కృషి చేస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ




గన్నేరువరం మార్చి 12 (ప్రజా జ్యోతి) : మండలంలోని సమస్యలపై అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి వాటి పరిష్కారానికి అనుక్షణం కృషి చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మండలంలోని సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలో పెండింగ్ లో ఉన్న పనులు, చేయాల్సిన అభివృద్ధి పనులకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని నేను కూడా ప్రతి సమావేశానికి వస్తానని అన్నారు.ప్రస్తుతం గ్రామాలల్లో స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వేసవి కాలంలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలను ప్రతిలబ్ధిదారుడికిఅందించాలని అధికారులకు తెలిపారు.గుండ్లపల్లి నుండి పొత్తురు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి మేము ఆనాడు పోరాటం చేస్తే అప్పుడున్న ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని 70కోట్లతో కేవలం ఒక జీవో తీసుకవచ్చి శంకుస్థాపన చేశారు తప్ప రోడ్డు పనులు ప్రారంభించలేదన్నారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక శాఖ నుండి పరిపాలన అనుమతులు తీసుకవచ్చి పనులు ప్రారంభించామనీ అన్నారు.అంతే కాకుండా మండలంలోని మైలారం డి 8 కాలువ కానీ ఇతర సాగునీటి సమస్యలు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కారిస్తామని తెలిపారు. గన్నేరువరం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి మండల అభివృద్ధి కి కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్





మెట్ పల్లి ప్రతినిధి మార్చి 12 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ ప్రజలకు ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అందుకు మున్సిపాలిటీ అధికారులు ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చూడాలన్నారు. ప్రత్యేక పరిశుద్య కార్యక్రమాలు చేపట్టి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.పట్టణ ప్రజల అవసరాలు తీర్చడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దివంగత కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ప్రతిష్టించాలి. కౌన్సిల్ సమావేశంలో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్ లు మెట్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేసిన దివంగత కాంగ్రెస్ నాయకులైన మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు విగ్రహాలని మున్సిపాలిటీలో ప్రతిష్టించాలని ఎమ్మెల్యే సంజయ్, చైర్మన్ సుజాతకు వినతిపత్రం అందించారు.అనంతరం సమావేశంలో చైర్మన్ సుజాత మున్సిపాలిటీ అభివృద్ధికి సంబందించిన 24 అంశాలను సభ్యుల మధ్య ఉంచగా కౌన్సిల్ సభ్యులందరు. ఏకగ్రీవంగా అమోధించి తీర్మానించారు. ఈ సమావేశంలో కమిషనర్ మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, మున్సిపల్ సిబ్బంది,కౌన్సిలర్ లు ఓజ్జల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మూఢనమ్మకాలను అడ్డుపెట్టుకొని అమా యక ప్రజలను దోచుకుంటున్న దొంగ బాబాలు,భూత వైద్యులు. ప్రజలు ఆరోగ్యాలు సరిగా లేక ఇబ్బందుల పాలై గుడిలో బాబాలను, భూతవైద్యులను కలవగా బాబాలైతే మీరు ఈ పూజలు చేస్తే బాగుపడతారంటూ పూజల పేరిట లక్షల్లో దోస్తున్నారని వారితో దగాపడ్డ అమాయక ప్రజలు తెలుపుతున్నారు.ఇదిలా ఉంటె భూత వైద్యులు అయితే చేతబడి చేశారంటూ మీ మీద ఉన్న దయ్యాన్ని వదిలించాలని కల్లబొల్లి మాటలు చెప్పి లక్షల్లో దోచుకుంటున్నట్లు సమాచారం.. మూఢనమ్మకాలతో ప్రజలను మోసం చేస్తున్న దొంగ బాబాల భరతం పట్టాలని పలు గ్రామాల ప్రజలుకోరుకుంటున్నారు.మూఢనమ్మకాలతో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న దొంగ బాబాల భరతం పట్టాలని పలు గ్రామాల ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈతతంగాన్ని అధికారులు పసిగట్టి అమాయక ప్రజలు మూఢనమ్మకాల వైపు పోకుండా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన, అటు అధికారుల పైన ఎంతైనా ఉందని ప్రజలు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు.

# నిరుపయోగంగా చేతిపంపు

### మరమ్మత్తులకు దిక్కేలేదు
### పట్టించుకునే నాధుడే లేడు
### బాగు చేయాలని కోరుతున్న బాటసారులు



రాయికల్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : ఒకప్పుడు బాటసారులా దాహార్తిని తీర్చిన చేతి పంపు పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ప్రధాన రహదారి పక్కనే చేతి పంపు ఎంతోమందికి మంచినీటిని అందించింది. కానీ నేడు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో చేతిపంపు ఉన్నప్పటికీ అది నిరూపయిగంగా మారింది. రాయికల్ మండలం రామాజీపేట్, భూపతిపూర్, మూటపెల్లి చౌరస్తాలో గల చేతి పంపు చాలా సంవత్సరాలుగా బాటసారులు దాహార్తి తీరుస్తున్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఆ చేతి పంపు నిరుపయోగంగా మారింది. పనిచేస్తున్న బోరుబావి చుట్టూ మట్టి చేరడంతో పనిచేయకుండా చేతిపంపు కిందికి కూరుకు పోయింది. గతంలో బస్సుల కోసం వేచి చూసే వారికి, ప్రయాణికులకు వేసవిలో దాహం తీర్చేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. గతంలో ఇక్కడ రోడ్డు వేసే సమయంలో ఈ చేతి పంపు కూడా పైకి లేపక పోవడంతో ప్రస్తుతం మట్టిలో కురుకుపోయింది. దీంతో ఆ చేతి పంపు నిరుపయోగంగా మారడంతో బాటసారిలు దానిని వినియోగించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా చేతిపంపు పైకి లేపి అవసరమైన మరమ్మత్తులు చేస్తే అక్కడికి వచ్చే ప్రయాణికులకు ఉపయోగ పడుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చేతి పంపును వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.





# సకాలంలో రైస్ మిల్లర్లు రైస్ ను బిడ్డర్లకు అప్పగించాలి

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -12: 2022-23 యాసంగి సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత యాసంగికి సంబంధించిన 2.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బిడ్డర్లకు వేలంలో కేటాయించి, ఈ ధాన్యాన్ని జిల్లాలోని 132 రైస్ మిల్లర్లకు కేటాయించా మన్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖరీఫ్ 2023-24 కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ కూడా మొదలుపెట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ నేతకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ

సుల్తానాబాద్ మార్చ్ 12( ప్రజా జ్యోతి) ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బుర్ర కొండయ్య ఉద్యమ నేత అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తానుపర్తి భాను ప్రసాద్ రావు ఎమ్మెల్సీ గారు తెలియజేశారు బుర్ర కొండయ్య గారు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి గౌడ సంక్షేమ సంఘాన్ని స్థాపించినటువంటి వ్యక్తి గీత కార్మికుల కోసం ఎనలేని పోరాటాలు చేసి జీలక్ పోయేటటు వంటి వ్యక్తి అహర్నిశలు గీత కార్మికుల కోసం తప్పించినటు వంటి ఉద్యమ నేత బుర్ర కొండయ్యని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో నాయకులు బుద్ధి ప్రసాదరావు కొక్కిరాల మహేశ్వర రావు చక్రధర్ రావు మోహన్ రావు టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బైరెడ్డి రామిరెడ్డి మండిగ గా రాజ నర్సయ్య కవ్వంపల్లి దుర్గయ్య గుడుగుల మహేందర్ కొత్తిరెడ్డి శరత్ రెడ్డి మాజీ సర్పంచ్లు మాడ కొండల్ రెడ్డి గోపు విజేంద ర్రెడ్డి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి గజ్జల తిరుపతి ఎండి ఖలీల్ మహిపాల్ రెడ్డి తిరుపతిరెడ్డి సాయి పవన్ సబ్బు శ్రీధర్ గూడెం వీరేశం ముంజం రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ఖనిలో రేపు ఉచిత కిడ్నీ పరీక్షలు



గోదావరిఖని, మార్చి 12 (ప్రజా జ్యోతి) ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 14న గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని సహజ పిల్లల హాస్పిటల్ ఎదురుగా కిడ్నీ అండ్ ఆండ్రాలజీ సెంటర్ లో ఉచిత కిడ్నీ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కే. రాజేందర్, డాక్టర్ కుందారపు గోపి కాంత్ తెలిపారు. మంగళవారం గోదావరిఖని లయన్స్ భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉచిత ఓపి, కిడ్నీ ప్రొఫైల్ పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ పై 50% రాయితీ ఉంటుందని, రూ 3000 విలువ గల పరీక్షలు రూ.1500కే చేస్తామని, ఉచిత క్యాంపు రోజున వచ్చిన వారికి ఆపరేషన్ సంబంధించి లేదా ప్రొసీజర్ అయ్యే ఖర్చులో 20% రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గోపి కాంత్ విజ్ఞప్తి చేశారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. విలేఖరుల ఈ సమావేశం లో మాజీ డిస్టిక్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, బంక రామస్వామి, కే రాజేందర్, గుగ్గిళ్ళ రవీంద్ర చారి, పి మల్లికార్జున్, వి ఎల్లప్ప, పి గోవర్ధన్ రెడ్డి, రాజేశ్ శర్మ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూమి పూజ

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 12 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామంలో సి.సి రోడ్డు నిర్మాణనికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారు. రూపాయలు 3 లక్షల తో పనులు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి,వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి, ఎంపిటిసి దేశెట్టి శాంతి, మండల కోఆప్షన్ ఎలేటి చిన్నరెడ్డి,నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి, జాజల జగన్ రావు,కంఠం రమేష్, లింగపెల్లి గంగాధర్ ,దేశెట్టి జివన్ ,పుప్పాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# మూడు వారాలుగా పోరాడి మృత్యు ఒడిలోకి చేరిన నందన్

**కేశవపట్నంలో అలుముకున్న విషాదఛాయలు**
**దుక్క సాగరంలో మునిగిన కుటుంబ సభ్యులు**
**సజీవంగా ఉండాలని అవయవాల దానం**

శంకరపట్నం, మార్చ్ 12(ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తనయుడు నందన్ (25) డెంగ్యూ జ్వరం ప్రబలి పరిస్థితి విషమించి యశోద ఆసుపత్రిలో పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వివరాలలోకి వెళితే మండల కేంద్రం కేశవపట్నం గ్రామానికి చెందిన గాజుల నందన్ హైదరాబాద్ లోని ఓ ఇన్స్టిట్యూట్ లో ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ చేస్తున్నాడు. కాగా గత నెలలో స్నేహితులతో కలిసి అవుట్ సైడ్ ఫోటోగ్రఫీ షూట్ కి వెళ్లారు. అటు నుండి అదే సమయంలో మేడారంలో ప్రారంభమైన సమ్మక్క జతరకు స్నేహితులంతా కలిసి వెళ్లారు. అక్కడ స్నేహితులంతా కలిసి దర్శనానికి వెళుతుండగా అచేతన పరిస్థితికి గురైన నందన్ కారులో ఉండిపోయాడు. ఈ సమయంలో కారులోనే వాంతులు చేసుకొని పడిపోయాడు. పార్కింగ్లో పక్కనే ఉన్నవారు గమనించి వైద్య శిబిరానికి తరలించారు. అక్కడి నుండి వైద్యుల సూచన మేరకు హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు డెంగ్యూ జ్వరం తీవ్రంగా ప్రబలిందని తెలిపారు. అత్యంత మెరుగైన వైద్యం కోసం ఆ రాత్రి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి నందన్ ని తరలించారు. మూడు వారాలుగా వైద్యం పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం



మృతి చెంది మృత్యు ఒడిలోకి చేరాడు. దీంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న తనయుడుని కోల్పోయిన తల్లిదండ్రులు దుక్క సాగరంలో మునిగిపోయారు. అతడి మరణాన్ని జీర్ణించుకోలేక సజీవంగా ఉండాలని కోరుకొని మరొకరికి ప్రాణం పోయాలన్న ఆలోచనతో అవయవాలను దానం చేసి మృతదేహాన్ని తీసుకొని మధ్యాహ్నం గ్రామానికి చేరుకున్నారు. సందర్శకుల సందర్శన అనంతరం బుధవారం ఉదయం అంత్యక్రియల ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు పదుల ప్రాయంలో నందన్ గ్రామంలో అందరితో కలిసి మెలసి చలాకీగా నవ్వుతూ, నవ్విస్తూ, చిరునవ్వుతో పలకరిస్తూ ఆప్యాయతలను పంచుకొని అందరికీ తలలో నాలుకలా మెదులుతూ మన్ననలు అందుకున్నాడు, ముఖ్యంగా అయ్యప్ప స్వామి మాల ధారణ దీక్షాపరుడిగా అయ్యప్ప స్వాముల సమాజంలో పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలలో ఎన్నో సేవలందించి ప్రత్యేక గుర్తింపుని పొందాడు. నందన్ మృతి తో కేశవపట్నం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా అతని మృతదేహాన్ని సందర్శించి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కుటుంబ అభిమానులు, స్నేహితులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# నిర్విర్యామంగా లయన్స్ క్లబ్ సామాజిక సేవలు


**రామగుండం లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ ప్రమోద్ కుమార్**



గోదావరిఖని, మార్చి 12 (ప్రజా జ్యోతి) గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో రామగుండం లయన్స్ క్లబ్ సేవలు 50 ఏళ్ల నుంచి నిర్విర్యామంగా కొనసాగుతున్నాయని లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. మంగళవారం గోదావరిఖని లయన్స్ క్లబ్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితంగా కృత్రిమ అవయవాలు అందజేస్తున్నామని ,ప్రతిరోజు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.రేకుర్తి ఆసుపత్రి లో పేదవారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు.2 బాడీ ఫ్రిజర్లు అందుబాటులో ఉన్నాయనని,వీటిని నామినల్ రెంటు వసూలు చేస్తున్నామని, ఈ ప్రాంతంలోని వివిధ కూడళ్లలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశామని,ఇప్పటి వరకు సుమారు రూ.25 లక్షల పైగా వెచ్చించి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు, ఎవరి నుంచి తాము విరాళాలు సేకరించకుండా కమిటీ ప్రతినిధులు స్వయంగా విరాళాలు అందజేసి సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని ప్రమోద్ కుమార్ తెలిపారు. నూతన కమిటీ రామగుండం లాయర్స్ క్లబ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఈ మల్లికార్జున్ ను నిండుకున్నట్లు తెలిపారు. సోమవారం లయన్స్ క్లబ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని 2024 – 25 ఎన్నుకున్నామని,ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ ఎల్లప్ప, కోశాధికారిగా పాకాల గోవర్ధన్ రెడ్డి తో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సామాజిక సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పి.మల్లికార్జున్, ఎ ల్లప్ప,గోవర్ధన్ రెడ్డి,కె.రాజేందర్, బంక రామస్వామి, గుగ్గిళ్ళ రవీంద్రాచారి, రాజేష్ శర్మ పాల్గొన్నారు.

# మంథని లో అక్రమ కట్టడాల కూల్చివేత

**కూల్చివేతల ప్రదేశాల్లో చోటు చేసుకున్న ఉద్రిక్తత**
**అక్రమ నిర్మాణాలపై చట్ట పరమైన చర్యలు ఉంటాయి: డిటిఎఫ్ ( జిల్లా టాస్క్ ఫోర్స్)**



మంథని, మార్చి 12 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు సెట్ బ్యాక్ క్రమబద్దీకరణ లో భాగంగా జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో నిబంధనలు అతిక్రమించి జరిగిన అక్రమ కట్టడాలను కూల్చివేశారు. పట్టణ కేంద్రంలో 5 కట్టడాలపై ఫిర్యాదులు అందాయని అందులో 2 కట్టడాలను సీజ్ చేసినట్లు, మిగిలిన 3 కట్టడాలను పాక్షికంగా కూల్చి, ఇంటి యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు డిటిఎఫ్ టీం లీడర్, మంథని డిప్యూటీ తాసిల్దార్ గిరి మీడియాకు తెలిపారు. ఇదే క్రమంలో మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి జరిగిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ లో రెవెన్యూ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మున్సిపాలిటీ, అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ కలిపి డిటిఎఫ్ టీం గా కలిసి పని చేయనున్నాయని అధికారులు తెలిపారు. నిర్మాణాల కూల్చివేత సమయంలో కొంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడినా కూడా అధికారులు, పోలీసులు కలిసి కట్టుదిట్టంగా విదులను నిర్వహించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 16 అక్రమ కట్టడాలు గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం. రెడ్డి సంఘం భవనం, ఓల్లాల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్స్ సీజ్ చేయగా కాగిత భూమయ్య,బుద్ధార్థి శ్రీనివాస్, రాచర్ల నాగరాజుకు చెందిన నిర్మాణాలను పాక్షికంగా తొలగించారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు





జగిత్యాల టౌన్, మార్చి 12 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ఆత్మరామ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం రోజున జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్. దేశాయ్, బీఆర్ఎస్ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు సుమారు 500 మంది బీఆర్ఎస్ బిజెపి నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి జీవన్ రెడ్డి ఆహ్వానించారు. ఉద్యమకారులు పడాల్ శ్రీనివాస్, పుల్లూరి సత్యనారాయణ, సింగం భాస్కర్, నాగుల కిషన్, హరిఅశోక్ కుమార్, జితేందర్, వాసాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాబాగౌడ్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి , గిరి నాగభూషణం, కొత్త మోహన్, బండ శంకర్, నందయ్య, దుర్గయ్య, నక్క జీవన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి
## కేకే మహేందర్ రెడ్డి ఆర్థిక సాయం

సిరిసిల్ల, మార్చి 12, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని స్థానిక బి వై నగర్ కు చెందిన తడక శ్రీనివాస్ అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకోగా, బాధిత కుటుంబానికి సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మంగళవారం రూ.10,000 ఆర్థిక సాయం చేశారు. ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా ఆదుకుంటామని కెకె మహేందర్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పిసిసి మెంబర్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లె లక్ష్మీనారాయణ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అడ్డగట్ల శంకర్, స్థానిక వార్డు ఇంచార్జీ స్వర్గం రాజు, అల్లే బాలరాజు, సిపిఐ నాయకులు పంతం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీలపై దాడులు నిర్వహించి జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 12 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో రెండో రోజు కూడా పలు ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ లపై దాడులు నిర్వహించి జరిమానా విధించడం జరిగింది.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విశాల్ సూపర్ మార్కెట్ వెనుక ఉన్న హైదరాబాద్ కు చెందిన తేజ కంపెనీ ఐస్ ఫ్యాక్టరీలో దాడులు నిర్వహించి ఫ్యాక్టరీని క్లోజ్ చేయడమైనదన్నారు. ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీల యజమానులు లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. ఐస్ క్రీమ్ లా పైన మనోఫ్యాక్చరింగ్ డేట్ ఎక్స్ పైర్ డేట్లు లేక ముృతున్నారని, లైసెన్స్ లేక నడుపుతున్నారని, తెలిపారు. ఇకపై లైసెన్స్ లేకుండా మనోఫ్యాక్చరింగ్ డేట్ లేకుండా అమ్మినచో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ముజీబ్, నరేష్, అశోక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 12 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి మండలం ఆర్ఎంపి, పీఎంపీ సమావేశం మెట్ పల్లి లోని నరేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంఘం పి ఎంపి ఆర్ ఎం పి అధ్యక్షులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ సాయి శ్రీనివాస హాస్పిటల్ ఫౌండర్ & చైర్మన్ మాట్లాడుతూ మెట్ పల్లి ఆర్.ఎం.పి పి.ఎం.పి చేస్తున్న సేవలకు కొని ఆడుతూ ఆర్.ఎం.పి పి.ఎంపి సేవలను గ్రామాలలో ఫస్ట్ ఎడ్ ట్రీట్మెంట్ అందించే శక్తి ఒక ఆర్.ఎంపి, పి.ఎంపి డాక్టర్లకే ఉందని ప్రాణాలు కాపాడే శక్తి ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది గనుక సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చూస్తాను అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ బండి శంకర్, అవుట్ల లక్ష్మణ్, బాలరాజు, కాషా గౌడ్, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ హయాంలో నిధులు రావడం అవాస్తవం

### రాజ్ ఠాకూర్ పై విమర్శలు చేస్తే ఊరుకోం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్



గోదావరిఖని, మార్చి 12 (ప్రజా జ్యోతి) ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ కృషి తోనే రామగుండం నగర పాలక సంస్థ కు టి యు ఎఫ్ ఐ డి సి నిధులు విడుదలయ్యాయని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ స్పష్టం చేశారు.పలువురు కార్పొరేటర్లతో కలసి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మంగళ వారం ఆయన విలేఖరులతో మాట్లాడారు.బి ఆర్ ఎస్ పాలనలో మంజూరు చేయించిన నిధులనే తాము తెచ్చినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. గతంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అవి కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. నిధుల కొరతతో అభివృద్ధి పనులు చేపట్టడానికి సతమత అవుతున్న తరుణంలో ఎం ఎల్ ఎ గా రాజ్ ఠాకూర్ విజయం సాధించిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 100 కోట్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. గతంలో 2017-18 లో సి ఎం ఎ ప్లాన్ గ్రాంట్ పేరుతో నిధులు మంజూరు చేస్తున్నట్లుగా ఉత్తర్వులు ఇచ్చి సుమారు రూ.40 నుండి రూ.50 కోట్ల విలువైన పనులు పూర్తి చేసిన తరువాత వాటికి నిధులు విడుదల చేయకుండా , ఏండ్ల తరబడి బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్ లను ఇబ్బంది పెట్టారన్నారు.ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ చొరవతో విడుదలైన టి యు ఎఫ్ ఐ డి సి రూ 100 కోట్లు , డి ఎం ఎఫ్ టి నిధులు రూ 10 కోట్ల తో త్వరలో పనులు , he at కానున్నాయని అన్నారు. బి ఆర్ ఎస్ హయాం లో మున్సిపల్ చట్టాన్ని మార్చి మేయర్ కు , కార్పొరేటర్లకు స్థానిక ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అధికారం లేకుండా చేశారని ఆరోపించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మునిసిపాలిటీ లకు నేరుగా నిధులు , ఆదాయం రాని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే నిధులు విడుదలవుతున్నాయని అన్నారు. 36వ డివిజన్ కార్పొరేటర్ బొంతల రాజేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండంను ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు . ఎం ఎల్ ఎ గా గెలిచి నప్పటి నుండి ఈ 3 నెలల కాలంలో అందరికీ అందుబాటులో ఉంటూ కార్యకర్తలకంటే ముందుగా నిరుపేద ప్రజలను కలుస్తూ వారి సంక్షేమం , నగర అభివృద్ధి , సమస్యల పరిష్కారం పై రాజ్ ఠాకూర్ దృష్టి సారించారని అన్నారు. స్థానికంగా ఖర్చు చేయాల్సిన సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు దాదాపు రూ 1500 కోట్లు గజ్వేల్, సిద్దిపేట , సిరిసిల్ల నియోజకవర్గాలకు కు తరలి వెళుతుంటే మాజీ ఎం ఎల్ ఎ పట్టించుకోలేదని విమర్శించారు. సింగరేణి అధికారులతో చర్చించి మాజీ ఎం ఎల్ ఎ ఇంటికి వెళ్ళే దారిలోనే తిలక్ నగర్ లోని పాత సింగరేణి స్కూల్ లో రెండున్నర కోట్ల వ్యయంతో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నిధుల విషయంలో బహిరంగ చర్చకు కూడా సిద్ధమని సవాల్ విసిరారు.8వ డివిజన్ కార్పొరేటర్ ధాతు శ్రీనివాస్ మాట్లాడుతూ కోరుకంటి చందర్ ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు కాగితాలకే పరిమితమై ఒక్క రూపాయి కూడా రాని పరిస్థితుల్లో ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ , మంత్రి శ్రీధర్ బాబుచొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి రూ 100 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించారని అన్నారు. స్వార్థ రాజకీయాలు తప్ప ప్రజా సంక్షేమం పట్టించుకోక పోవడంతో కోరుకంటి చందర్ హయాంలో రామగుండం వెనుకబడి పోయిందని అన్నారు. సింగరేణి స్థలాలు ఇచ్చినప్పటికీ నిధుల కొరతతో మహిళా భవన్ లు , సీనియర్ సిటిజెన్ హాళ్లు కట్టలేక పోయారని అన్నారు. సోమారపు సత్యనారాయణ హయాంలో విడుదలైన నిధులతో తన డివిజన్ లో పనులు జరిగాయని అన్నారు. కోరుకంటి చందర్ అవాకులు చవాకులు పేలితే ప్రజల్లో మరింత చులకన అవుతారని అన్నారు. ఇరవై ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ పులేందర్ మాట్లాడుతూ టి యు ఎఫ్ ఐ డి సి నిధులు విడుదల చేయలేక గత ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. నగరాభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ ను అవమానించే విధంగా మాట్లాడితే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు శంకర్ నాయక్ , సాగంటి శంకర్ పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### ఎంపిటిసి సరిత జయపాల్ రెడ్డి సేవలు అభినందనీయం
### మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహా రెడ్డి





హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహా రెడ్డి సూచించారు. మండలంలోని సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ ఎంపిటిసి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి 5-10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. సుమారు రూ. 4 లక్షల విలువతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1500 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తాను చదువుకున్న సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభించారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహా రెడ్డి మాట్లాడుతూ....విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్ష లంటే భయం వీడాలని, ఏకాగ్రత, పట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సంపాదించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు, సమస్యలున్న ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకూడదని సేవా దృక్పందంతో గ్రామ ఎంపిటిసి గుడిపాటి సరిత జైపాల్ రెడ్డిలు ముందుకు వచ్చి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, సామాగ్రిని అందించడం గొప్పతనమని అభినందించారు. అనంతరం సరిత జయపాల్ రెడ్డిలు మాట్లాడుతూ...పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికావద్దని, లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తనవంతు సహాయం చేస్తూనే ఉంటానన్నారు. కాగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంపిటిసి సరిత జయపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపగా గ్రామ ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ మంద మంజుల, ప్రధానోపాధ్యాయులు భూపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్కాకుల రాంప్రసాద్, మచ్చా పవన్కుమార్, గుంటి ఎల్లయ్య, పొద్దుటూరి కిషన్రెడ్డి, బంటు శ్రీనివాస్, నాంపల్లి విజయలక్ష్మి, మురికి శ్రీలత, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉగాది కవితల పోటీ

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 12 ( ప్రజా జ్యోతి ) : శ్రీ క్రోధి నామ ఉగాది పండుగ సందర్భంగా జిల్లా స్థాయి ఉగాది కవితల పోటీ నిర్వహిస్తున్నట్లు ఉగాది ఉత్సవ కమిటి అధ్యక్షుడు రాంపల్లి రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక రచయితల సంఘం మెట్ పల్లి న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇట్టి ఉగాది కవితల పోటీలో జిల్లా రచయితలు, కవులు ఏదేని అంశంపై 20 పంక్తులకు మించకుండా వ్రాసి, 8801800222 , 9014354283 అన్న నెంబర్లకు వాట్సాప్ పంపాలన్నారు. విజేతలు అయిన కవులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఉత్తమ కవులకు ఏప్రిల్ 9 రోజున మెట్ పల్లి లో జరిగే ఉగాది ఉత్సవాల కార్యక్రమంలో సన్మానం ఉంటుందన్నారు. కవులు తమ కవితల్ని మార్చి 30 వ తేదీ లోపల పంపాలని సూచించారు. ఈ సమావేశంలో సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, మెట్ పల్లి న్యూస్ పబ్లిషర్ బొద్దు సుధాకర్ పాల్గొన్నారు.



# రంగు రాళ్లతో రాజ్యమేలుతున్న బడా బడా వ్యాపారులు

**ప్రజలను నిస్సాయతను ఆసరా చేసుకుని సొమ్ము చేసుకుంటున్న పంచాంగ గ్రహీతలు వాస్తు పండితులు**
**మూఢనమ్మకాలను అడ్డుపెట్టుకొని అమాయక ప్రజలను దోచుకుంటున్న బాబాలు, భూత వైద్యులు.**
**మూఢనమ్మకాలతో ప్రజలను మోసం చేస్తున్న దొంగ బాబాల భరతం పట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.**





మెట్ పల్లి ప్రతినిధి మార్చి 12 (ప్రజా జ్యోతి) : పంచాంగాలను నమ్మి పలువురు జ్యోతిష్యులు చెప్పిన పంచాంగం పేర్ల మీద చెప్పే రాశ్యాధిపతికి వచ్చే గ్రహానికి ,నక్షత్రానికి వచ్చే గ్రహానికి, నామధేయం పైన వచ్చే రాశ్యాధిపతికి వచ్చే గ్రహానికి, జ్యోతిష్యులు ఆయా రాళ్లను పెట్టుకోమని చెబుతారు. అయితే క్యారెట్ కు వందల్లో వచ్చే రాళ్లను, వేలల్లో, లక్షల్లో డబ్బులు దండుకొని అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కొందరు జ్యోతిష్యులు అయితే వారి వారి ఇంటి వద్దనే రాళ్లను పెట్టుకొని అమ్ముతారు. దీనిలో భాగంగా కెంపు, ముత్యము, పగడము, పచ్చ, పుష్యరాగము, వజ్రము, గోమేధికము, వైడూర్యము, ఇంద్రనీలము, రాళ్లను ఎక్కువ ధరలకు అమ్ముకొని అమాయక ప్రజలను ఇబ్బందుల గురి చేస్తున్నారని సమాచారం.అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాటిని పరిశీలించి నట్లయితే అసలివి ఏవో, నకిలివి ఏవో ఏర్పడతాయని పలువురు ప్రజలు కోరుతున్నారు. కొందరైతే అసలు రాళ్లుగా పలు కంపెనీల పేరుతో తెల్లటి కవర్లలో పెట్టి అమ్ముతున్నట్టు తెలియ వచ్చింది. ఇకపోతే పంచాంగం మీద కొంత నమ్మకం పెట్టుకొని ఎంత డబ్బైనా పెట్టడానికి ప్రజలు ఆరాట పడుతున్నారని సమాచారం. నవరత్నాల సెట్ రూపంలో వ్యాపారులు డబ్బులు దండుకోవడంలో వారికి వారే సాటిగా పోటీపడుతున్నారు. రంగు రాళ్లు, అసలు రంగు రాళ్ళని వినియోగదారులకు రెండో రకం, మూడో రకం రాళ్ళను అమాయక ప్రజలకు అమ్మి అందిందంతా దోచుకుంటున్నారు. ప్రజలు వారి వారి ఇబ్బందులతో పంచాంగాలు చెప్పే జ్యోతిష్యులను సంప్రదించి వారు సిఫారసు చేసిన జాతి రత్నాలు పెట్టుకుంటే తలరాత మారుతుందని భ్రభలో పడి నకిలీరాళ్లను పెట్టుకొని పలు ఇబ్బందులు పాలవుతున్నారని తెలియవచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రంగు రాళ్లు అమ్మే వ్యాపారులపై తగు చర్యలు చేపట్టి అమాయక ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారుల పైన ఎంతయినా ఉందని కొందరు నష్టపోయిన ప్రజలు కోరుతున్నారు.

### మరీ వివరాల్లోకి వెళితే..

ప్రజల నిస్సాయతను ఆసరా చేసుకొని సొమ్ము చేసుకుంటున్న పంచాంగ గ్రహీతలు, వాస్తు పండితులు ప్రజలు అప్పుడప్పుడు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గమనించిన పంచాంగం గ్రహీతలు, వాస్తు పండితులు, ఇబ్బందులకు గురవుతున్న ప్రజల వద్ద సులువుగా తమకు ఇష్టం వచ్చిన రీతిలో డబ్బులు దోచుకొని యదేచ్ఛగా కొనసాగుతున్నారు. పంచాంగ గ్రహీత లైతే డాక్టర్ల ఫీస్ కంటే కన్సల్టెంట్ ఫీజు 200 నుండి 500 వరకు తీసుకొని పంచాంగం చెప్పి రాళ్ళను అంటగట్టి మీరు బాగుపడతారని చెప్పి నమ్మ పలుకుతున్నారు. అంతేకాకుండా ఇక వాస్తు పండితులైతే చక్కగా ఉన్న ఇల్లును కూడా వాస్తుకు లేదంటూ ప్రజలను మభ్యపెట్టి డబ్బులు దోచుకుంటున్నట్లు సమాచారం. వారి నుంచి నిరుపేద ప్రజలను కాపాడవలసిన బాధ్యత అధికారుల పైన ఎంతైనా ఉందని ప్రజలు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతిని అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

గన్నేరువరం మార్చి 12 (ప్రజా జ్యోతి) : మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండల కేంద్రంలో మంగళ వారం గన్నేరువరం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18న మంథని మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక

మంథని, మార్చి 12 (ప్రజా జ్యోతి) మార్చి 18న మంథని మునిసిపల్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎన్నికలు నిర్వహించుటకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థ సారథి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఎం.డి. ముజమిల్ ఖాన్, మంథని ఆర్.డి. ఓ. హనుమ నాయక్ ను ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా గత నెల 16 న జరిగిన మంథని మున్సిపల్ అవిశ్వాస బల పరీక్షలో బి.అర్.ఎస్.పార్టీకి చెందిన 7 గురు కౌన్సిలర్స్ మంథని మున్సిపల్ ఛైర్మన్ పుట్ట శైలజ పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటేసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లు పదవులు కోల్పోయారు.ఈ నేపథ్యంలో ఖాళీ అయిన సీట్ల భర్తీ కోసం మార్చి 18 న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎంపిక జరగనుంది.అయితే పూర్తి స్థాయి మేజార్టీ ఓట్లు ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఛైర్మన్,వైస్ ఛైర్మన్ ఎన్నిక లాంచన ప్రాయంగా మారనుంది.




## జిల్లా జైలులో ముస్లిం ఖైదీలకు
# ఇఫ్తార్, జానిమాజ్, నమాజ్ టోపి, తస్బీ ఖురాన్ పంపిణీ

**గత 26సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ నేతల ఔదార్యం**



కరీంనగర్ మార్చి 13 ప్రజా జ్యోతి జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తూ.. ఉపవాస దీక్షలు (రోజా ) చేపడుతున్న ముస్లిం ఖైదీలకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచనల మేరకు మంగళవారం ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, ఖైదీల ఇఫ్తార్ కోసం పండ్లు, డ్రైఫ్రూట్స్, నమాజ్ కోసం జానిమాజులు, టోపీలు, తస్బీహ్, సూరే యాసిన్, సూరే రహమాన్, ఖురాన్ మజీద్ లను పంపిణీ చేశారు. జిల్లా జైలు పర్యవేక్షకుడు సమ్మయ్యకు, జైలర్ రమేశ్ లకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ మాట్లాడుతూ తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు గత 26 సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి, నమాజ్ ఆచరించడం కోసం సామాగ్రి, ఖురాన్ లను అందిస్తున్నామన్నారు. ఇదే కాకుండా రంజాన్ పర్వదినం ఈదుల్ ఫితర్ సందర్భంగా కుల మతాలకు అతీతంగా యావత్తు ఖైదీలకు, జైలు సిబ్బంది 650 మందికి చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియాలను పంపిణీ చేస్తున్నామన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ అభివృద్ధి కోసం, నాయకుల కోసం పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు చేయాలని ఖైదీలకు, ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ముస్లిం సమాజానికి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ మాసంలో చెడును పారద్రోలి.. మంచిని ప్రసాదించాలని, ఎంఐఎం దేశ వ్యాప్తంగా విస్తరించి, విజయం సాధించాలని, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వాన్ని ప్రజలు బల పర్చాలని అల్లాహ్ ను వేడుకున్నారు. ఎక్కువ సమయం ఫోన్లలో కాకుండా ప్రార్థనల్లో గడపాలని ముస్లిం యువతకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఇబ్రహీం, కార్పొరేటర్ శర్ఫుద్దీన్, నాయకులు కరీంఖాన్, సాజిద్, సాజిద్ మాజిద్, బాస్, ఇస్మాయిల్, ఇలియజ్, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా వ్యాయామంతో మెరుగైన ఆరోగ్యం

**సింగరేణి ఆర్.జి.1జిఎం శ్రీనివాస్**




గోదావరిఖని, మార్చి 12 (ప్రజా జ్యోతి) సిఈఆర్ క్లబ్ లో నూతనంగా జీఎం ను ఏర్పాటు చేశారు .మంగళ వారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం సిఈఆర్ క్లబ్ లో జరిగిన కార్యక్రమానికి జిఎం చింతల శ్రీనివాస్ హాజరై చేతుల జీఎం ను ప్రారంభించారు.అనంతరం జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం, వైద్య, ఆరోగ్యం కోసం ఎంతో ఖర్చు చేస్తుందని ఇందులో భాగంగా సుమారు రూ.7 లక్షల వ్యయంతో అధునాతన జిఎం ఐటమ్స్ ( ట్రేడ్ మిల్, ఎక్సర్ సైజ్ సైకిల్స్, లెగ్ ప్రెస్ మిషిన్, బెంచ్, పవర్ మిషిన్, చిన్నింగ్ అండ్ బార్ ) యంత్రాలతో నూతన జిమ్ ను ఏర్పాటు చేయటం జరిగింది. అవకాశాన్ని ఉద్యోగులు తప్పక వినియోగుంచుకొని చక్కటి ఆరోగ్యం పెంపొందించు కోవాలని జిఎం కోరారు. వ్యాయామం అనేది శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం చేసే శారీరక ప్రక్రియ. వ్యాయామం ఎక్కువగా కండరాలను, రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగు పరచడానికి, క్రీడలలో మంచి ప్రావీణ్యత సాధించడానికి, అధిక బరువు తగ్గించుకోవడానికి, మానసిక ఉల్లాసం కోసం వినియోగ పడుతుందన్నారు. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం వలన మన శరీరపు వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుంది, గుండెకు సంబంధించిన వ్యాధులు, స్థూలకాయం, మధుమేహం వంటి వ్యాధులు రాకుండా నిరోధిస్తుంది. కొన్ని రకాల మానసిక వ్యాధుల వారికి ఇది తోడ్పడుతుంది. శారీరక అందాన్ని పెంపొందించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని కలుగచేస్తుంది. తద్వారా మానసిక ఒత్తిడుల నుంచి కూడా దూరం చేస్తుంది. బాల్యంలోనే వచ్చే ఊబకాయం లాంటి సమస్యలకు వ్యాయామం చక్కటి పరిష్కారం.వ్యాయామం సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరమని, శరీరపు బరువును నియంత్రించడానికి, కండరాలను దృఢంగా శక్తివంతంగా ఉంచడానికి, ఎముకలను బలంగా చేయడానికి, వ్యాధి నిరోధక శక్తిని వృద్ధి చెందడానికి తోడ్పడుతుందన్నారు. దైనందిక వ్యాయామం వల్ల అధిక రక్తపోటు, స్థూలకాయం, గుండె జబ్బులు, మధుమేహం, నిద్రలేమి, మానసిక రోగాల వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా నివారించవచ్చునని జిఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, పర్సనల్ ఏజీఎం లక్ష్మి నారాయణ,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, కార్పోరేటర్లు పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, అడ్డాల స్వరూప రామస్వామి, సివిల్ ఎజిఎం నాగేశ్వర్ రావు సీనియర్ పి.ఒఅండ్ సెక్రటరి బంగారు సారంగపాణి, రాజం, ప్రభాకర్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజయ్య, సత్యనారాయణ, జాన్ కెనడి, పాషా పాల్గొన్నారు.

# సంకెపల్లిలో సీసీ రోడ్లు, డ్రైనేజిలకు భూమి పూజ



వేములవాడ, మార్చి 12, (ప్రజాజ్యోతి): పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన 14 లక్షల రూపాయల ఎంపీ నిధులతో వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణంకు ఎంపీటీసీ బుర్ర లహరిక శేఖర్ గౌడ్ మంగళ వారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంపిటిసి బుర్ర లహరిక శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సంకేపల్లి గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గతంలో కూడా నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్న బండి సంజయ్ కుమార్ కి సంకేపల్లి గ్రామ ప్రజల పక్షాన, భారతీయ జనతాపార్టీ కార్య కర్తలు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెకర్ల లక్ష్మణ్, జింక శ్రీనివాస్, నాగుల రాము, బూత్ అధ్యక్షులు నాగుల సురేష్, సిల్వెని ప్రశాంత్, నాగుల పూర్ణచందు, మండల కార్యదర్శి జింక శేఖర్, గౌడ సంఘము అధ్యక్షుడు దశగౌడ్, జింక ఎల్లయ్య, జింక చందు,మచ్చ తిరుపతి,మర వేణి బాలయ్య, చెపురి మనోహర్, మరవేణి దుర్గయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి



మెట్ పల్లి, మార్చి 12 (ప్రజాజ్యోతి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్ పల్లి నగర శాఖ అధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిచాలని కోరుతూ రెవెన్యూ డివిజనల్ అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం నగర కార్యదర్శి కాసిపాక అరవింద్ మాట్లాడుతూ మన జగిత్యాల జిల్లాలో ఉన్నవే 4 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, అందులో మన మెట్ పల్లి డిగ్రీ కళాశాల రెండవ స్థానంలో ఉందని, కళాశాల ప్రారంభై 10 సంవత్సరాలు కాబోతున్న కళాశాల గోడలు కూడా పూర్తి కానీ పరిస్థితి ఉందన్నారు. బస్టాండ్ కళాశా లకు దూరంగా ఉండడం వలన విద్యార్థులు కళాశాలకీ వెళ్ళడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నా. వర్ష కాలం వస్తే కళాశాలలోనికి వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. సెమిస్టర్ పరీక్షల సమయంలో కళాశాలలో సెంటర్ పడితే పరీక్ష రాసే విద్యార్థులు తరగతి గదిలో ఉండే గబ్బిలాలతో అవస్థలు పడుతున్నారన్నారు. తరగతి గదులలో కిటికీలు సరిగా లేక తరగతి గదిలోకి కోతులు వస్తున్నాయన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి మార్చ వలసిందిగా కోరుతున్నమని అని నగర కార్యదర్శ కాసిపాక అరవింద్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, కార్యవర్గ సభ్యులు జయంత్, గోపి, పవన్ కళ్యాణ్, విఘ్నేష్, సాయిరామ్, నాగరాజ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కటినంగా శిక్షించాలి

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మార్చి 12: మంచిర్యాల జిల్లా చెన్నూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ,దళిత జర్నలిస్ట్ కునుకుంట్ల వెంకటరాజ్ పై దాడి చేసిన వారిని కటినంగా శిక్షించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాలను రాస్తే దాడులు చేస్తారా!, బెదిరి స్తరా! సంపుతరా ! అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో వాస్తవాలను బయటపెట్టడానికే విలేకర్లు ఉన్నారని , ప్రభుత్వ బియ్యాన్ని అమ్ముకునే కాంట్రాక్టర్ లపై కట్టడి చేయాలని విలేకరులు రాస్తే దానిని కంట్రోల్ చేయాల్సింది పోయి తిరిగి దాడి చేయడం ఏమిటనీ ప్రశ్నించారు. దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు అటెంప్ట్ టు మర్డర్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్ దూత రాజు, చీమల ఆనంద్ దుర్గం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# వీడియో కాన్ఫరెన్స్ లు రైతులు వినియోగించుకోవాలి



మల్యాల, మార్చి 12 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మంగళవారం ఉదయం 10 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు మామి డి అధిక ఉష్ణోగ్రతల వల్ల పంట నష్టం గురించి శాస్త్రవేత్తలతో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మామిడి లో పూత పిందెలు రాలడం (ఒత్తిడి కారణంగా మామిడి లో ఫలాలు పడిపోవడం) వాటి నివారణ చర్యలపైన అవగహన శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర (సంగారెడ్డి పండ్ల పరిశోధన) పలు సూచనలు చేశారు. అధిక ఉష్ణోగ్రత పంటలకు నష్టం కలు గుతుందని ఏడిఆర్ జి శ్రీనివాస్ (జగిత్యాల) రైతులకు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విని యోగించుకోవాలని,రైతులకు కోసం ప్రతి మంగళ,శుక్ర వారాలు వివిధ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వ హించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్,వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల,కా రుణ్య,ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా





జగిత్యాల టౌన్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : అర్బన్ 3 సెక్టార్ 44 వార్డు గంజ్ రోడ్ అంగన్వాడి కేంద్రంలో మంగ ళవారం పోషణ పక్వాడలో భాగంగా 'పోషన్ బీ..పడాయి బీ..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసి డిఎస్ సూపర్ వైజర్ స్వరూప రాణి పాల్గొని మాట్లాడుతూ ప్రీస్కూల్ తల్లులకు, కాలనీ వాసులకు బాల్య సంరక్షణ విద్య ఈసిసిఈ సంసిద్ధ అసెస్మెంట్ కార్డ్స్, ప్రాంతీయ సాంప్రదా యక ఆహార పద్ధతులు, పోషకాహారంపై తల్లులకు వివరిం చారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్ర మాలలో పిల్లలను భాగస్వామ్యంలో చేయడం ద్వారా వారు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా భాషా పరంగా అభివృద్ధి చెందుతూ బడికి సంసిద్ధులు అవడానికి దోహద పడుతుందని తెలిపారు. గర్భిణీ సమయం నుంచి పిల్లలు రెండు సంవత్సరాల వరకు గల వెయ్యి రోజుల కాల వ్యవధిలో తీసుకోవాల్సిన పోషకాహారం, రక్తహీనతను నివారించే, రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం గురించి అవి తీసుకునే విధానం గురించి గర్భిణీలకు తల్లులకు కిశోర బాలికలకు పూర్తి అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో కూడా పెరటి తోటలో పెంపకాన్ని న్యూట్రి గార్డెన్, విశిష్ట తను కూడా వివరించి ప్రతి ఇంట్లో న్యూట్రి గార్డెన్ పెట్టాలని కూడా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కౌన్సిలర్ రజిత మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి, పిల్లలకు వారందించే సేవల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వరూప రాణి, హెచ్చ్యాబి గౌతమి, అంగన్వాడీ సెంటర్ టీచర్ తిరుమల దేవి, వార్డు మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం

**ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 12 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని తిలక్ నగర్ లో నివాసముంటున్న తిమ్మని విజయనిర్మల ఇంటో దొంగలు పడి సుమారు 80 వేల విలువగల వస్తువులను ఎత్తుకు పోయినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిలక్ నగర్లో నివాసముంటున్న విజయనిర్మల తన కూతురుతో కలిసి ఇబ్రహింపట్నం లో ఉంటున్న తన తల్లి వద్దకు సోమవారం సాయంత్రం వెళ్ళింది, మంగళవారం ఉదయం తన ఇంటి సమీపంలోని వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి ఉందని బాధితురాలికి ఫోన్ ద్వారా తెలుపగా, బాధితురాలు వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి 10 వేల విలువైన వెండి, రెండు గ్రాముల బంగారు కమ్మలు,25 వేల నగదు, ఒక ల్యాప్ ట్యాప్, పట్టుచీర ను ఎత్తుకొని పోయారని పిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు సేక రించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# టెన్త్ మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

జగిత్యాల టౌన్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : 2022 వేసవిలో పదవ తరగతి పరీక్షల విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యా యులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జగిత్యాల జిల్లా పక్షాన జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్, మూల్యాంకన విధుల నుండి ఉద్యోగ విరమణకు దగ్గర్లో ఉన్న ఉపాధ్యాయులను, దీర్ఘకా లిక వ్యాధులతోపాటు, ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడు తున్న ఉపాధ్యాయులను మినహాయించాలని సూచించారు. గత సంవత్సరం 2023 పదవ తరగతి మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించవలసిన రెమ్యూనరే షన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. 2022 వేసవి సెలవుల్లో 10వ తరగతి విధులు నిర్వహించిన ప్రధానోపా ధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిఇఓ స్పందిస్తూ మూల్యాంకన విధుల మ్యూనరేషన్ త్వరలోనే సంబంధిత ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేస్తామని, 2022 వేసవి సెలవుల్లో 10వ తరగతి విధులు నిర్వ హించిన ప్రధానోపాధ్యాయుల సంపాదిత సెలవుల విషయమై ఉత్తర్వుల్లో స్పష్టత కొరకు కమిషనర్ కు పంపామని, క్లారిఫికేషన్ రాగానే ఉత్తర్వులు మంజూరు చేస్తామని తెలిపారు. పదవ తరగతి విధుల నుండి ప్రస్తుతం ఎవరికి మినహా యింపు ఇవ్వడం లేదని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బోగ రమేష్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్య క్షుడు ఎడ్ల గోవర్ధన్ ఉన్నారు.



# కుల సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**
**జగిత్యాల మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రూ.20 లక్షల కేటాయింపు**
**నిర్మాణ ప్రొసీడింగ్స్ పత్రాల అందజేత**

జగిత్యాల రూరల్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : కుల సంఘాల అభివృద్ధికి, సంఘ సభ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మున్నురుకాపు ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం వ్యక్తిగతంగా లక్ష రూపాయల చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలవడం అందరి బాధ్యత అని అన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించకుండా బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు లేదన్నారు. రైతు బిడ్డగా నాలుగు దశాబ్దాలుగా మున్నూరు కాపులు ఆదరిస్తున్నారన్నారు. జగిత్యాల రూరల్ మండలం తిప్పన్న పేట గ్రామంలోనిజగిత్యాల రామాంజనేయ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మంటపాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు. జగిత్యాల రామాంజనేయ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మున్నూరు కాపు సంఘం నాయకుల విన్నపం మేరకు, నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి రూ.20 లక్షల నిధులు కేటాయించారు. జగిత్యాల రూరల్ మండలం తిప్పాన్న పేట లోని ఫంక్షన్ హాల్ లో



ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రూ.20 లక్షల విలువైన ప్రొసీడింగ్స్ అందజేశారు. అనంతరం మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ జీవన్ రెడ్డిని పార్లమెంట్ కు పంపితే జగిత్యాల నుండి ఆదిలాబాద్ వరకు రైల్వే లైన్ వేస్తారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డికి మద్దతు ఇవ్వడంతో పాటు, గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసే నిరుపేదల పక్షపాతి జీవన్ రెడ్డి అని కొనియాడారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకొని, కంటికి రెప్పలా కాపాడే జీవన్ రెడ్డి వెంట మున్నూరు కాపు కులస్థులందరం వెంట నడుస్తామని భరోసా నిచ్చారు. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మున్నూరు కాపుల సమష్టి ఐక్యత కోసం ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడాన్ని అభినందించారు. కళ్యాణ మంటపం నిర్మాణం పూర్తి చేసేందుకు ఎన్ని నిధులు అయిన మంజూరు చేస్తామని భరోసానిచ్చారు. దేశానికి అన్నం పెట్టే రైతు బావులపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులకు 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల్లో ఆత్మ స్థైర్యం నింపారని, రైతులకు చేసిన సేవలకు వైఎస్ రాజశేఖర రెడ్డిని తరతరాలుగా గుర్తు ఉంచుకుంటారన్నారు. కనీస మద్దతు ధర అమలు చేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కనీస మద్దతు ధర కు చట్ట బద్దత కల్పిస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుందన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో కనీస మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించాలని రైతులు తరబడి పోరాటం చేస్తున్నారన్నారు. దేశంలో ప్రధాన ఉపాధి, ఉత్పత్తి రంగం వ్యవసాయం అను పునరుద్ఘాటించారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి, పారిశ్రామికంగా ఎంత కృషి చేసినా వృథాయే అని అన్నారు. కనీస మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించక పోతే రైతులను ఓటు అడిగే నైతిక హక్కు లేదని, గ్రామీణ వ్యవసాయ ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించేందుకు సోనియా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టారన్నారు. తెల్ల రేషన్ కార్డు అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ ఉపాధి పొంది, లబ్ది పొందే ఏకైక పథకం జాతీయ ఉపాధి హామీ పథకం అని, గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం వరం లాంటిదన్నారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుబంధం చేస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని మరింత పటిష్టం చేసేలా, వ్యవసాయానికి అనుబంధం చేసేలా కృషి చేస్తామన్నారు. కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని ఏటా నిధులు పెంచాల్సి ఉండగా, క్రమేపీ తగ్గిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ పంటలకు ధరలు గిట్టుబాటు కాక రుణగ్రస్తులుగా మారుతున్నారు. రుణ మాఫీ చేసి, రైతులను రుణ విముక్తులను మాజీ ప్రధాని చరణ్ సింగ్ ఆదర్శమూర్తి, చరణ్ సింగ్, స్వామినాథన్ కు భారత రత్న ఇవ్వటమే కాదు.. వారి ఆలోచన విధానం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. బడా వ్యారస్తులకు రుణాలు మాఫీ చేస్తున్నారని, రైతులకు రుణాలు మాఫీ చేస్తే రైతులు సోమరి పోతులు అవుతారని వ్యాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును అందరూ అండగా ఉండాలన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమని, తాను నిజమైన రైతు బిడ్డననీ,స్వయంగా వ్యవసాయం చేస్తున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ కుటుంబాలు అండగా తనకు రాజకీయంగా అండగా నిలిచాయని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు దీటి అంజయ్య పటేల్, సిరిపురం రాజేశం, కోశాధికారి అంగలి రాజన్న, ములాసపు రాజన్న బారతపు లింగా రెడ్డి, ముస్కే శ్రీనివాస్, మాసం రమేష్, రాష్ట్ర నాయకులు వొడ్నాల రాజశేఖర్, చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, అడ్వకేట్స్ గోవిందుల రాజన్న, రాచకొండ రామన్న, కొలగాని మధుసూదన్, చీటి లక్ష్మీ నారాయణ, చెవుల గంగన్న, చిట్ల రవీందర్, జంగిలి రవి, ఆకుల నాగరాజు, గంగం రెడ్డి, బొల్లోజి అరుణ్ కుమార్, ముద్దం నాగరాజు, గంగం స్వామి, జంగిలి చంద్రమౌళి, కూసరి మల్లయ్య, శీలం రమణ, జంగిలి రాజమౌళి, పుప్పాల గంగాధర్, ముద్దం రాజిరెడ్డి, ములాసపు మల్లేశం, పిట్ట రాజన్న, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి రక్తదానం చేసిన యువకులు

మంథని, మార్చి 12 (ప్రజా జ్యోతి) ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి మంథని నియోజకవర్గం మలహర్ రావు మండలానికి చెందిన దుర్గా వెంకట్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో ఇందారపు వంశీ కృష్ణ, ఇందారపు ప్రమోద్ కుమార్, బందెల వరుణ్,ఆసిఫ్ ఉన్నారు.




## బైండోవర్ నిబంధనలను పాటించని వ్యక్తి కి జరిమానా విధింపు

రుద్రంగి మార్చ్ 12 ప్రజా జ్యోతి: బైండోవర్ నిబంధనలను పాటించని వ్యక్తి కి జరిమానా విధించినట్లు రుద్రంగి ఎస్సై అశోక్ పేర్కొన్నారు..రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గొల్లెం నర్సింగ్ S/o. నరసయ్య అనే వ్యక్తి తేదీ 11.09.23 రోజున తాసిల్దార్ & ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు రుద్రంగి పోలీస్ వారు మంచి ప్రవర్తన గురించి బైండోవర్ చేయడం జరిగిందని కానీ ఆ వ్యక్తి బైండ్ ఓవర్ నిబంధనలను పాటించక ఒక నేరంలో పాల్గొనడంతో అతను క్రమశిక్షణతో లేడని అతనికి అతనికి తేదీ 5.03.2024 రోజున రుద్రంగి తాసిల్దార్,ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీలత 30,000 రూపాయలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా మహేందర్

జగిత్యాల టౌన్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో జగిత్యాల దేవిశ్రీ గార్డెన్ అధినేత పెండెం మహేందర్ భారీ మెజారిటీతో గెలిపొందారు. ఇంకా ఉపాధ్యక్షుడు మర్రిపెల్లి గంగరాజం, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మర్రిపెల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్ గెలిపొందారు. కాగా మహేందర్ ఎన్నిక పట్ల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యెన్నం కిషన్ రెడ్డి, వుటూరి శ్రీనాథ్, సిరిసిల్ల వేణు గోపాల్, రాచర్ల విజయ్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.



## ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ముస్తాబాద్ మార్చి 11(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ అందులోని ముఖ్యమైనది బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు లేని ప్రతి పేదవాడు గౌరవప్రదంగా బతకాలి అని ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయడం గర్వకారణం అన్నారు. దానికి నిదర్శనమే ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు



ఉచిత బస్సు,500 రూపాయలకే సిలిండర్ మరియు ఉచిత విద్యుత్తు పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తూ హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజల పట్ల మరియు రాష్ట్ర అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి కనబడుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నరసయ్య,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొండం రాజిరెడ్డి,మిర్యాల కార్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, పట్టణ అధ్యక్షుడు తాళ్ల విజయకుమార్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మండలంలోని ఆయా గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా శక్తి విధాన ఆవిష్కరణ కార్యక్రమానికి తరలిన మహిళలు

ముస్తాబాద్ మార్చి 11(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామీణ పట్టణ మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికై మహిళా శక్తి విధాన ఆవిష్కరణ కార్యక్రమానికి ముస్తాబాద్ మండలం నుండి మహిళలు సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ కి వెళ్లారు.ఈసందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల అభ్యున్నతి కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించింది అన్నారు. సమాజంలో మహిళల అభివృద్దె ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అన్నారు. ఈ క్రమంలోనే వడ్డీ లేని రుణాలు మరియు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ పార్టీ అందిస్తుంది అన్నారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందించి మాట నిలబెట్టుకుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల కార్ శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు తలారి



నర్సింలు,యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్,తాళ్ళ విజయ్ రెడ్డి,సీనియర్ నాయకులు వేముల సత్యం గౌడ్,ఎల్సాని దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

రాయికల్, మార్చి 12 (ప్రజాజ్యోతి) : రాయికల్ మండలం ఇటిక్యాల ఆదర్శ పాఠశాలలో విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న పది మంది మహిళా ఉపాధ్యాయులకు తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండలశాఖ తరపున మంగళవారం ఘనంగా సన్మానించారు. భావి భారతపౌరులను తీర్చి దిద్దే గురుతర బాధ్యత వహిస్తున్న మహిళలను పలువురు కొనియాడారు. నారీ శక్తిని అభినందించారు. ఈ కార్య



క్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, పిజిటి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యస్ సదాశివ్, తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు మహేశ్వర శర్మ, రాయికల్ మండల శాఖ అధ్యక్షులు కస్తూరి భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి యస్ గంగాధర్, నాయకులు యం.శాంత కుమారి, వి.సంపత్ కుమార్, ఉపాధ్యాయులు పి.జ్యోతి ఉషారాణి, రజిత, ప్రదీప తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే దుఃఖం వస్తుంది

మొదటిపేజీ తరువాయి..

కోతలతో.. ఆత్మహత్యలకు, వలసలకు ఆలవాలమైన తెలంగాణ.. ఇగ ఎక్కడైతది తెలంగాణ.. దశ దిశ లేకుండా అన్నమో రామచంద్ర అని అలమటించాం. ఆ రోజు ఎవరికీ విశ్వాసం లేదు. తెలంగాణ అనే మాటనే అసెంబ్లీలో మాట్లాడ వద్దనే ఆంక్షలు' ఉండేవని గుర్తు చేశారు. రైతులు నిలబడగ లుగుతం అనుకున్నరు... కానీ 3 నెలల్లోనే పంటలు ఎండబెట్టే పరిస్థితి. కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయ స్థిరీకరణ చేశాం. రైతుబంధు తీసుకువచ్చాం. 24గంటలు ఫ్రీ కరెంటు ఇచ్చాం. రైతు పండించిన ప్రతి గింజను కనీస మద్దతు ధరకు కొని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు వేశాం. ఈ సదుపాయంతో తెలంగాణ రైతాంగానికి గుండె ధైర్యం వచ్చింది. ఇగ నిలబడగలుగుతం అనుకున్నరు. కానీ, మూడునెలల్లోనే ఇంత మార్పు జరిగితే.. పంటలు ఎండబెట్టే పరిస్థితి. నా కళ్లల్లో నీళ్లు వస్తున్నయ్. ఏం అన్యాయం.. ఏం గరి' అని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ కదనభేరి సభలో కేసీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పాలనను తూర్పారబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆ నాడు సమైక్య పాలకులను తిట్టినం. ఇప్పుడు అంతకన్నా భయంకరంగా తయారైంది. నేను చేనేత కార్మికులకు మనవి



చేస్తున్నా. మీరు మళ్లీ బతకాలంటే మీ తరఫున కొట్లాడే వాళ్లు.. అసెంబ్లీలో ఉన్నరు. పార్లమెంట్‌లో ఉండే అవసరం ఉంటుంది. ఇటు రాష్ట్రాన్ని.. అటు కేంద్రాన్ని నిలదీస్తాం. చేనేత కార్మికులు ఆలోచన చేయాలి' అని కేసీఆర్ పిలుపునిచ్చారు

## మొన్న తమాషకు ఓటేశారు

ఓటు తమాషాకు వేయొద్దు. మొన్న తమాషాకు వేశారు. కరెంటు బాగైంది.. మంచినీళ్లు బాగైనయ్.. రైతుబంధు వస్తుంది.. అన్ని సెటిల్ అయ్యాయి.. బాధ లేదు.. వీడు ఎక్కువ ఇస్తమని దురాశకు అటు చేయి చూపారు. తీర్థం పోదం తిమ్మక్కంటే.. వాడు గుళ్లే.. మనం చలిలే. నమ్మి తీర్థం పోయినం.. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నం ఏమైంది ? వాళ్లు మంచిగ పదవులకెక్కారు.. బ్రహ్మాండంగా ఉన్నరు. డబ్బు మూటలు గుంజుతున్నరు. దౌర్జన్యంగా దోపిడీ చేస్తున్నరు. ఢిల్లీకి మళ్లీ సూట్‌కేసులు పంపుతున్నరు.. ఆ పని మీద ఫుల్ బిజీగా ఉన్నరు. ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్.. ఢిల్లీ.. ఢిల్లీ, హైదరాబాద్ తిరుగుడు. మూడునెలల్లో తొమ్మిది సార్లు పోతరా? ఇన్ని యాత్రలా? ఏం జరుగుతుంది ? మరోసారి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ గద్దల పెద్దలదగ్గర.. పాదాల దగ్గర తాకట్టుపెట్టి.. మన ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నరు. ఇది ఈ విధంగానే కొనసాగాలా? లేక ప్రజల పక్షాన బలం గళం వినిపించి పోరాడే నాయకులు పార్లమెంట్‌కు వెళ్లాలా? ఆలోచించాలి' అన్నారు.

## బీజేపీ ఎంపీలు నలుగురు ఏం చేశారు

'ఇంతకు ముందు నలుగురు బీజేపీ ఎంపీలు ఏం చేశారు? ఏకాన పైస తెచ్చారా? ఏమన్నా రాష్ట్రానికి లాభం చేశారా? దయచేసి ఆలోచన చేయాలి. అవలోకగా, తమాషాగా ఓట్లు వేయొద్దు. భయంకరంగా దేశం అన్నివిధాలా నష్టపోతున్నది. ఈ దేశంలో అవసరానికి మించిన బొగ్గు నిల్వలు ఉన్నయ్. 360 బిలియన్ టన్నుల బొగ్గు ఉన్నది. 70వేల టీఎంసీల నీళ్లు నదుల్లో ప్రవహిస్తున్నయ్. 40కోట్ల ఎకరాల సాగుభూమికి సరిపడా నీళ్లు ఉన్నయ్. కేంద్రంలో సమర్థవంతమైన ప్రభుత్వం ఉంటే.. బ్రహ్మాండంగా యావత్ దేశం కరెంటు కొరత లేకుండా ఉంటుంది. మొన్న నన్ను ఆగవట్టి బ్రేక్ కొట్టారు కానీ.. మొన్న గెలిచి ఉంటే.. ఆపాటికి దేశంలో చైతన్యం చేసేవాడిని. చిన్న దెబ్బతగిలింది పర్వాలేదు. ఓర్చుకుందాం.. తట్టుకుందాం. ఉద్యమాలు చేసినోళ్లం. ఓపిక ఉన్నోళ్లం. పేగులు తెగేదాక కొట్లాడే శక్తి.. ధైర్యం ఉన్నోళ్లం.. ధైర్యంగా ముందుకెళ్లాలి. దళితబంధు తెచ్చినా.. చేనేత కార్మికుల కోసం తెచ్చినా.. రైతుబంధు తెచ్చినా.. కులం, మతం, జాతి ప్రసక్తి లేకుండా.. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టినా.. బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు పెట్టిన కులం.. మతం, జాతి చూడలేదు. ఇవాళ మనం తెలంగాణ జాతిగా నిలబడాలి. కలబడాలి. ఇక్కడికి ఉపన్యాసం చెప్పేందుకు రాలేదు. ఒక సందేశం, ఒక టేకాఫ్.. ఇది లక్ష్మీగడ్డ కాబట్టి.. ఇదేగడ్డ నుంచి తెలంగాణ సాధించాం కాబట్టి.. నేను మీ అందరికీ నమస్కరిస్తున్నా'నన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాల నిర్వహణ**
**పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 12: రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని



అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించా లని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన




చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో ఆర్డీఓ లు సి.హెచ్. మధుమోహన్, హనుమా నాయక్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన షెడ్యూల్ మేరకు పకడ్బందీగా పోషణ పక్షం అమలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**9 మార్చి నుంచి మార్చి 23 వరకు పోషణ పక్షం నిర్వహణ**
**చిరుధాన్యాల వినియోగం పెంచేలా విస్తృత ప్రచారం కల్పించాలి**
**పోషణ్ బీ, పడాయి బీ అంశంపై అవగాహన కల్పన**
**ఇంటింటికి వెళ్ళి పిల్లల గ్రోత్ మానిటర్ చేయాలి**
**పోషణ పక్షం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి – 12: నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోషణ పక్షం పోస్టర్ ను అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 9 నుంచి మార్చి 23 వరకు పోషణ పక్షం క్రింద నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మనకు కొర్రలు, అరికెలు, ఊదలు, సామలు, అండు కొర్రేలు మొదలగు ఐదు రకాల చిరు ధాన్యాలు అందుబాటులో ఉంటాయని, ప్రజలలో చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే లాభాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని, చిరు ధాన్యాలలో ఉండే పోషక విలువలు పూర్తిస్థాయిలో వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, 5 ఏళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా చేయడమే పోషణ అభియాన్ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరం పోషణ్ పక్షం కార్యక్రమాన్ని పోషణ్ బీ పడాయి బీ, సాంప్రదాయ ఆహార పద్ధతులపై అవగాహన, గర్భిణీల, చిన్న పిల్లల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఆటల ద్వారా పోషకాహారంపై ప్రచారం చేయాలని, రక్తహీనత తగ్గించేందుకు గిరిజన గ్రామాల్లో చిరుధాన్యాలు, స్థానిక ఆహారం, సాంప్రదాయ ఆహారంపై అవగాహన కల్పించాలని, చిరు ధాన్యాలతో తయారు చేసిన సాంప్రదాయ వంటకాల పోటీలను నిర్వహించాలని, గర్భిణీల కోసం ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు నియమాల ప్రచారం చేయాలని, గర్భిణీల సంరక్షణ కోసం మగ వారికి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లిపాలు ఇవ్వడంపై గృహ సందర్శన చేసి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, డిసిపిఓ కమలాకర్, పోషన్ అభియాన్ బ్లాక్ కో–ఆర్డినేటర్ హసీబ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

